# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 19 : జిల్లాలో ధాన్యం కొనుగోల విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు ధాన్యం ఎంత, కొను గోలు చేసిన ధాన్యం ఎంత, ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటి వరకు జరిగిన చెల్లింపులు ఎంత అని అధికారులను ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం ఉంటే వెంటనే కొను గోలు చేసి మిల్లులకు పంపించాలని, వెంటనే ఆన్ లైన్‌లో వివరాలు నమోదు చేయించాలని సూచించారు. మిల్లర్ల నుంచి రెండు రోజుల్లో తీసుకున్న ధాన్యానికి రశీదు తీసుకోవాలని సూచించారు. ఏదేని కారణం చేత మిల్లర్లు ధాన్యం దింపుకోకపోతే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణాధికారి దృష్టికి తెచ్చి సమస్య పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ప్రతి కొను గోలు కేంద్రంలో వరి తూర్పారబట్టడానికి ఫ్యాన్లు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులను సరిపడా కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లయ్ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులు ధాన్యాన్ని అమ్మిన వెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి విశ్వనాథ్, డీఏవో గోవింద్‌నాయక్, కో-ఆపరేటివ్ అధికారి ప్రసాదరావు, డీఆర్డీవో ఉమాదేవి, డీపీఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

### తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లాలో తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి తాగునీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు లేని ఇల్లు ఉండకూడదని, పేదలకు స్వచ్ఛభారత్ కింద ఉచిత మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్డు లేని ఇండ్లు జిల్లాలో 365గుర్తించామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా గుర్తించిన వాటికి వెంటనే నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్‌వో ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజినీర్ మేఘారెడ్డి, డీఈవో సురేశ్, డీపీవో గోవింద్‌నాయక్, డీపీఆర్‌వో సీతారాం తదితరులు ఉన్నారు.

### కళాయాత్రను విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్, నవంబర్ 19 : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను నిర్వహిస్తున్నారని అందుకు అధికారులు, ప్రజలు కళాయాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జి.వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టరేట్ నుంచి ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించేందుకు కళాకారులు డిసెంబర్ 7వతేదీ వరకు మూడు ప్రోగ్రాంల చొప్పున 57 ప్రోగ్రాములు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 6న రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు కళాబృందం వనపర్తి జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో సీతారాం, డీపీవో సురేశ్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏవో భానుప్రకాశ్, కళాకారులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

### తాసీల్దార్లు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 19 : తాసీల్దార్లందరూ ప్రతి రోజూ మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోళ్లు జరుగుతున్న తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి తాసీల్దార్లతో ధాన్యం కొనుగోళ్ల అంశంపై వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు , గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. అదేవిధంగా తాసీల్దార్లు , ఆర్ ఐలు మిల్లులను సందర్శించి అక్కడ ధాన్యం దింపు కోవడంలో సమస్యలు ఉన్నాయా అనే విషయంపై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లయి అధికారి కాశీ విశ్వనాథ్, డీఎం వైపీ రమేశ్, తాసీల్దార్లు ఉన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, నవంబర్ 19 : సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లాకేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గద్వాల, గట్టు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 లబ్ధిదారులకు రూ.7,49,500 విలువ గల సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా వాటిని మంగళవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, నాయకులు విజయ్‌కుమార్, ప్రతాప్‌గౌడ్, రాజశేఖర్, రామకృష్ణ, రాఘవేంద్రరెడ్డి, గోవిందు, ఆంజనేయులు, కుర్వన్న, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమేశ్ నాయుడు, చక్రధర్‌రావు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మాట తప్పిన ప్రభుత్వం

• బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకులు కుర్వ పల్లయ్య




అయిజ పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మద్దతు తెలిపిన బీఆర్‌ఎస్వీ నాయకులు

అయిజ, నవంబర్ 19 : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పులను విడుదల చేస్తామని ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, కేవలం మాటల తోనే కాలం వెళ్లదీస్తూ విద్యార్థులను రోడ్ల పైకి తెస్తుందని బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య దుయ్యబట్టారు. డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులను విడుదల చేయక పోవడంతో మంగళవారం డిగ్రీ కళాశాలల అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు నిరవధికంగా బంద్ చేయడంతో బీఆర్‌ఎస్వీ నాయకులు కుర్వ పల్లయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పరిపాలన చేతకాక విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు రోడ్లమీదకు తెచ్చిన సీ ఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో కొనసాగే నైతికహక్కు లేదన్నారు. చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బంద్‌కు పిలుపునివ్వడం ప్రభుత్వ చేతగాని తనమే అన్నారు. ఢిల్లీకి మూటలు ఆపి, విద్యార్థులు చదువుకునే ప్రైవేట్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ మండల నాయకులు మత్తాలి, మాల వీరేశ్, రాజు, సూర్య తేజ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందుల్లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

• కలెక్టర్ సంతోష్

అలం పూర్ చౌరస్తా, నవంబర్ 19 : రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తిని కొను గోలు చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవెల్లి మండలంలోని జాతీయ రహదారిపై ఉన్న వరసిద్ధి వినాయక పత్తి మిల్లును కలెక్టర్ తనిఖీ చేసి, కొనుగోళ్లను పరిశీలించారు. ముందుగా కలెక్టర్ రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీసీఐ కొను గోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలన్నారు. టోకెన్‌లో సూచించిన విధంగా ఆయా తేదీల్లో మాత్రమే రైతులకు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు అదేశించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని, అందులో రైతుల సంఖ్య, వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం, రైతు పేరు, ఫోన్ నెంబర్, ఎకరాల సంఖ్య, మిల్లుకు తీసుకొచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలను పొందుపర్చాలని కలెక్టర్ అదేశించారు. ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి, పోలీస్‌శాఖ, సీసీఐ అధికారులు, మిల్లర్లకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, డీఏవో సక్రియానాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీసీఐ ప్రతినిధి రాహుల్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### సర్వేను త్వరగా పూర్తి చేయాలి

గద్వాల అర్బన్, నవంబర్ 19 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల తాసీల్దార్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఈనెల 23వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పెరి గిన గృహాల జాబితాను ప్రత్యేక అధికారులు పరిశీలించి, వాటి వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ అపరేటర్లను గుర్తించి, వారి పనిని సూపర్ వైజర్లు పర్యవేక్షించాలన్నారు. డేటా ఎంట్రీ అపరేటర్లను సమన్వయం చేసి సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం పోస్టరును అవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యాం సుందర్, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు అధికారులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

### దివ్యాంగులకు క్రీడాపోటీలు

గద్వాల రూరల్, నవంబర్19 : డిసెంబర్ 3న దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి సుధారాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. క్రీడా పోటీలు ఈనెల 22న ఉదయం 9గంటలకు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేదీ నిర్ధారణ కోసం ఏదైనా ఒక ఐడీ కార్డు, ఆధార్, సదరం సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు. పరుగు పందెంలో పాల్గొనే వారు ఎవరి ట్రై సైకిల్ వారే తీసుకరావాలన్నారు.

### 22న అభిప్రాయ సేకరణ

వనపర్తి టౌన్, నవంబర్ 19: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కలెక్టరేట్‌లో తెలంగాణ బీసీ కమిషన్ బృందం అభిప్రాయ సేకరణకు బీసీ సంఘాలు, అధ్యక్షులు, కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులతో పాటు ఇతర సభ్యులు హాజరై విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి మంగళవానం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీసీ కులాల సంఘాల దామాషా ప్రకారం జనాభా లెక్కల పరిగణ అభిప్రాయ సేకరణ జరుగనుందని, కులాల స్థితిగతులపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, సభ్యులు జయప్రకాశ్, తిరుమల గిరి సురేందర్, బాలలక్ష్మిలు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థనలు, సల హాలు, సూచనలు తెలియ జేసేందుకు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



అమరచింత పోలీస్‌స్టేషన్‌లో రికవరీ చేసిన సెల్‌ఫోన్లను బాధితులకు అందజేస్తున్న ఎస్సై సురేశ్

అమరచింత, నవంబర్ 19: నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కృష్ణంపల్లి గ్రామంలో సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మన్న, గ్రామ పెద్దలు వెంకటన్న, ముకుందం, కాంగ్రెస్ నాయకులు సురేశ్, బీఆర్‌ఎస్ నాయకులు కుర్మారెడ్డి, సుధాకర్, రాజు, కుర్వ బీజేపీ నాయకులు హరీశ్, మల్లరెడ్డి ఉన్నారు. అనంతరం వివిధ చోట్ల మొబైల్ ఫోన్లను పొగొట్టుకున్న 103మంది బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేయగా రికవరీ చేసిన రూ.లక్షా ఎనభై వేల విలువ చేసే 11 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. ఫోన్ల రికవరీలో ప్రత్యేక శ్రద్ధ చూపిన కానిస్టేబుల్ అరవింద్‌ను ఎస్సై అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చింతరేవులలో ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్న గ్రామ పెద్దలు

మల్దకల్, నవంబర్ 19 : మండలంలోని బిజ్వారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చింతరేవులలో ..

ధరూరు, నవంబర్ 19 : రైతులందరూ తమ ధాన్యాన్ని కొను గోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని చిన్నచింతరేవుల గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సవారన్న, ఈశ్వర్, బెల్లం, రైతులు, యూత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

### 22న చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం

గద్వాల టౌన్, నవంబర్ 19 : జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లోని బస్తీదవాఖానలో ఈనెల 22న ఎన్ఎం డీ సౌజన్యంతో హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్ప మంగళవారం ప్రకటనలో తెలిపారు. శిబిరంలో 0–16 ఏండ్ల పిల్లలకు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి టూడీఇకో పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు 9121276741నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

### ఆర్టీసీ స్థలంలో షాపులకు అద్దె చెల్లించాల్సిందే.

మానవపాడు, నవంబర్ 19 : ఆర్టీసీ స్థలంలో ఎవరైనా షాపులు పెట్టుకుని జీవనం చేస్తే వారు తప్పనిసరిగా అద్దె చెల్లించాలని ఉమ్మడి జిల్లా డిప్యూటీ రీజినల్ మేనేజర్ లక్ష్మి ధర్మ అన్నారు. మండలకేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్‌ను డిపో మేనేజర్ మురళీకృష్ణతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఆర్టీసీ స్థలంలో ఏర్పాటు చేసుకున్న షాపుల యజమానులకు నేరుగా కలిసి ఆర్టీసి నిబంధనలు వివరించారు. ఆర్టీసీ స్థలంలో ఎవరైనా సరే స్థలాలను వాడుకుంటూ షాపులను నడిపే వాళ్లు తప్పనిసరిగా ఐదేండ్లు అగ్రిమేంట్ చేసుకోవాలన్నారు. వారి వారి స్థలాలను బట్టి నెలసరి అద్దె తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని సూచించారు. బస్ షెల్టర్ ఆవరణలో 36 షాపులు నిర్వహిస్తున్నారని అందులో ఇప్పటివరకు 18షాపులు అగ్రిమెంట్ చేసుకొని నెలసరి అద్దె చెల్లిస్తున్నారన్నారు. మిగత షాపుల యాజమానులు కూడా అగ్రిమేంట్ తీసుకొని నెల నెల అద్దె చెల్లించాలన్నారు. అగ్రిమేంట్ చేయించుకోక పోతే అ స్థలాల్లో వేరేవారికి అవకాశం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, షాపుల యాజమానులు పాల్గొన్నారు.

### ఉపాధిహామీలో అవినీతి బట్టబయలు

అమరచింత, నవంబర్ 19: ఉపాధిహామీ పథకంపై మంగళవారం మండలకేంద్రంలోని డీఎంఆర్ పాఠశాల ఆవరణలో మూడో విడుత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కొంకనోనిపల్లి, పాంరెడ్డి పల్లి, చింతరెడ్డిపల్లి, క్రిష్ణంపల్లితో పాటు వివిధ గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగినట్లు డీఆర్‌డీఏ నాగేంద్రం, ఏపీడీ సుల్తాన్ గుర్తించారు. మొత్తం రూ.53,468 అవినీతి జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం 14 గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లకు జరియానా విధించినట్లు అధికారులు తెలిపారు.

### ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 19 : ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం రాజీవ్ చౌరస్తాలో ప్రేమ్ టైలర్ నిర్వాహకులు మన్నెం ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రేమ్ టైలర్ మన్నెం రెండు జతలు కుట్టించుకున్న వారికి ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పేద కుటుంబంలో పుట్టినప్పటికీ బతుకుదెరువు కోసం టైలర్ వృత్తిలో జీవిస్తూ ప్రతిఒక్కరూ క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో స్ఫూర్తివంతమైన సేవలు చేస్తున్నారన్నారన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ వస్తువులు నివారించడంలో భాగంగా ముద్రించిన కాటన్ బ్యాగులను పంపిణీ చేశారన్నారు. తన కూతురు కావేరి స్వయంగా హస్తకళ నైపుణ్యాలతో గీసిన చిత్రపటాన్ని ఎస్పీకి బహూకరించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ, ఎస్సై హరిప్రసాద్, జలందర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్సై నిరంజన్, నిర్వాహకురాలు చెన్నమ్మాథామస్, సఖి నిర్వాహకురాలు కవిత, మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఉంగ్లం తిరుమల్ ఉన్నారు.

# దాడి చేయడం సమంజసంకాదు

• తాసీల్దార్‌పై దాడి ఘటనపై విచారణ చేసిన డీఎస్పీ సత్యనారాయణ



తాసీల్దార్ కార్యాలయంలో విచారణ చేస్తున్న డీఎస్పీ సత్యనారాయణ

ఇటిక్యాల, నవంబర్ 19: ప్రజలకు నిరంతరం సేవలందించే అధికారులపై దాడి చేయడం సమంజసంకాదని డీఎస్పీ సత్యనారాయణ పేర్కొన్నారు. మునగాల గ్రామంలో మల్టీపుల్ వర్కర్‌ను మార్చాలంటూ నవంబర్ 1వ తేదీన విధుల్లో ఉన్న తాసీల్దార్‌పై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై మంగళవారం ఆయన విచారణ చేపట్టారు. ఘటన జరిగిన రోజు చోటు చేసుకొన్న పరిణామాలపై తాసీల్దార్‌తో పాటుగా కార్యాలయ సిబ్బంది మొత్తం 14మందిని వేర్వేరుగా విచారణ చేసి విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవస్థలో భాగంగా నిత్యం ప్రజలకు సేవలందిస్తూ మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న వ్యక్తిపై దాడిచేయడం సహించరానిదన్నారు. ఈ ఘటనపై పారదర్శకంగా సాక్షులను విచారించినట్లు తెలిపారు. తదుపరి చట్టపరంగా చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో ఇటిక్యాల ఎస్సై వెంకటేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఆపాలి

గద్వాల,నవంబర్19: పెద్ద ధన్వాడ గ్రామ శివారులో పచ్చని పంటలు పండే పొలాల మధ్య యజమానులు, అధికారులు నిబంధనలు తుంగలో తొక్కి ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభించ డానికి ప్రయత్నిస్తున్నారని ఈ పనులు వెంటనే నిలిపివేయాలని కోరుతూ మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చిన్నధన్వాడ, చిన్న తాండ్రపాడ్, నౌరోజీక్యాంపు, నసనూర్ తదితర గ్రామాల ప్రజలు, రైతులు కలెక్టర్ సంతోష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు,రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మా గ్రామాలు రెండు, మూడు కీలో మీటర్ల పరిధిలో ఉన్నాయని ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే కంపెనీ నుంచి వచ్చే జల, వాయు కాలుష్యం వలన మా పొలాలు బీడు భూములుగా మారే ప్రమాదం ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కంపెనీ ఏర్పాటు చేస్తున్న పొలాలకు సమీపంలోనే పెద్ద ధన్వాడ దళిత రైతులకు 152ఎకరాల భూమి గత ప్రభుత్వాలు ఇచ్చాయన్నారు. వీటితో పాటు 2009లో తుంగభద్రకు వరద వచ్చిన సమయంలో చిన్నధన్వాడ గ్రామానికి చెందిన దళితుల ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఆరు ఎకరాల భూమి కేటాయించిందన్నారు. చుట్టు పక్కల ఊర్లు, పచ్చని పొలాలు ఉన్న ప్రాంతంలో కంపెనీ వారు పనులు నిలిపివేయకుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారని పోలీసులు కంపెనీ వాళ్లకు సహకరిస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు రైతులు విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రైతులు నారాయణ, జయరామిరెడ్డి, నర్సింహులు, జేమ్స్, తిమ్మప్ప, సుధాకర్‌గౌడ్, దిలీప్‌రెడ్డి, వీరభద్రయ్య, శేషిరెడ్డి , సత్యనారాయణ, రాఘవరెడ్డి, బాబురావు, నర్సింహా గౌడ్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

# వరి, పత్తి కొయ్యలను తగలబెట్టరాదు



రైతు నేస్తం వీసీలో పాల్గొన్న ఏవో, హెచ్ఈవోలు, రైతులు

అయిజ, నవంబర్ 19 : వానకాలం సీజన్ ముగుస్తున్న వేళ వరి, పత్తి పంట కోసిన తర్వాత కొయ్యలు, కట్టెలను తగలబెట్టరాదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులకు సూచించారు. మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో వీసీలో మంత్రి, వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు చేశారు. వరి, పత్తి కొయ్యలను తగలబెట్టకుండా భూమిలో కలిసేలా కలియ దున్నడం ద్వారా భూసారం పరిరక్షించడం, వాయి కాలుష్యం, నేలకాలుష్యం, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం లేకుండా భావి తరాలకు చక్కటి పర్యావరణం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతులు వరి, పత్తి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూసారం తగ్గి పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందన్నారు. యాసంగిలో చిరుధాన్యాల సాగును పెంచాలని విశాఖపట్నం వ్యవసాయ, ఆర్థిక పరిశోధ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. కొత్త పంట క్రయ, విక్రయాలకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. సమావేశంలో ఏవో జనార్దన్, హెచ్ఈవో మహేశ్‌కుమార్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

### పంటల అవశేషాల దహనాన్ని తగ్గించాలి

గట్టు, నవంబర్ 19 : పంటల అవశేషాల దహనాన్ని తగ్గించాలని ఏవో హన్మంతురెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని గొర్ల ఖాన్ దొడ్డిలో ఇటీవలనే వరిపైరు కోసిన భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. వరికొయ్యల అవశేషాలను కుళ్లింపచేయ డానికి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను ఎకరానికి 50కిలోల ఎస్ఎస్పీ, 10–15కేజీల యూరియాను వరికొయ్యల అవశేషాలపై చల్లి, నీటి తడి ద్వారా డీకంపోజింగ్ వేగవంతం చేయాలన్నారు. వరి అవశేషాలను రోటోవేటర్ ద్వారా మట్టిలో కలియ దున్ని పోషకాలను విడుదల చేయాలన్నారు. ఈ ప్రక్రియ తరువాత 20–30 రోజుల్లో కొయ్యల అవశేషాలు పూర్తిగా కుళ్లిపోయి భూమికి పోషకాలు లభిస్తాయని ఏవో స్పష్టంచేశారు.

### 21న జిల్లాస్థాయి క్రీడా పోటీలు

ఈనెల 21న జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు శిశు సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని వికలాంగుల కమిటీ సభ్యులు, దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### విద్యార్థులకు సువర్ణ అవకాశం

గద్వాల రూరల్, నవంబర్ 19 : విదేశాలలో ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు IETS, GRE, TOFEL వంటి అర్హత పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి రమేశ్‌బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనార్టీ(ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్దిస్ట్) విద్యార్థులు directormscccc telangana@ gmail. com వెబ్ సైట్‌లో దర ఖాస్తు చేసి దర ఖాస్తుల తోపాటు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్ ఫోటో(2) జత చేసి ఈనెల 30వ తేదీన సాయంత్రం 4గంటలోపు తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్, 3వ అంతస్తు జామియా నిజా మీయా కాంప్లెక్స్ గన్ ఫౌండరీ, అబిడ్స్ హైదరాబాద్‌లో అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు 040–23236 112 నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

### లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి టౌన్, నవంబర్ 19 : ముందస్తు లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్‌పర్సన్ ఎం.ఆర్ సునీత అన్నారు. మంగళవారం పోలీస్ అధికారులు, న్యాయమూర్తులతో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ , ఎక్సైజ్ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ , చిన్న చిన్న కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈనెల 23, 30, డిసెంబర్ 7న ముందస్తు లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి రజిని జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీలత, రెండో అదనపు సివిల్ జడ్జి జానకీ, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి, అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్ వెంకటరమణ, బాలనాగయ్య, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

### పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గోపాల్‌పేట, నవంబర్ 19 : మూడునెలలుగా వేతనాలు రావడం లేదని మండలంలోని బుద్దారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు మంగళవారం పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేసి, ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ, అదనంగా కేటాయించిన పనులను కూడా చేస్తున్నామని, మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు, పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈశ్వరయ్య, రామకృష్ణ, రామ చంద్రయ్య, నాగరాజు, పుష్పలత, అలివేలు, సంధ్యా, నాగలక్ష్మి ఉన్నారు.